## నా వస్తువులు నాకిచ్చేయండి : కాంగ్రెస్ అభ్యర్థి



లబోదిబోమంటున్న ఓటర్లు

2 లో

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్తంభాద్రి  భద్రాద్రి

శుక్రవారం | 13 | ఫిబ్రవరి | 2026  పేజీలు : 8

# కార్మిక శక్తిని తాకట్టు పెట్టేందుకే లేబర్ కోడ్స్

**-మోడీ పాలనలో హక్కుల హననం**
**-కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నేతల హెచ్చరిక**
**-ఖమ్మంలో ప్రదర్శన**





**ప్రజాపక్షం/ ఖమ్మం :** దేశంలోని కార్మిక శక్తిని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తీసుకు వచ్చిందని అఖిలపక్ష, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్స్‌తో పాటు విద్యుత్, విత్తన సవరణ బిల్లులు, విబిజీరాంజీ చట్టం కూడా దేశ ప్రజల పాలిట శాపంగా మారాయని వాటిని తక్షణం రద్దు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఖమ్మంలోని పెవిలియన్

మిగతా 2లో..

## తేలనున్న అభ్యర్థుల భవితవ్యం



**-నేడు మున్సిపల్ ఓట్ల లెక్కింపు**
**-లెక్కింపుకు పటిష్ట ఏర్పాట్లు**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనుంది. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు శుక్రవారం చేపట్టనున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి, అశ్వారావుపేట, ఇల్లందు మున్సిపాలిటీలతో పాటు కొత్తగూడెంతో పాటు కొత్తగూడెం కార్పోరేషన్ ఓట్ల లెక్కింపు జరగనుంది. ఉదయం ఎనిమిది గంటల నుంచి లెక్కింపు ప్రారంభిస్తారు. తొలుత పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి ఆ తర్వాత మిగిలిన ఓట్లను కట్టలు కట్టి లెక్కింపు ప్రారంభిస్తారు. కొత్తగూడెం కార్పోరేషన్‌లో నాలుగు రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరగనుండగా మిగిలిన అన్ని మున్సిపాలిటీలలో రెండు రౌండ్లలో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏదులాపురంలో 37,435, వైరాలో 20,668, సత్తుపల్లిలో 22,434, కల్లూరులో 16,428, మధిర 20,078 ఓట్లు పోలయ్యాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేటలో 12,849 ఓట్లు పోల్ కాగా ఇల్లందులో 23,121 ఓట్లు, కొత్తగూడెం కార్పోరేషన్‌లో 100453 ఓట్లు

మిగతా 2లో..

## మోడీ పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం



**- కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి**
**- ఎంఎల్‌ఏ కూనంనేని**

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** కేంద్రంలోని బిజేపి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం జరుగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివ రావు అన్నారు. కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త పిలుపులో భాగంగా కార్మిక,కర్షక, ఉద్యోగ, మహిళా, మోటార్ ట్రాన్స్‌పోర్టు,ఆటో, క్యాబ్, భారీ వాహనాలు, పలు వర్గాలు సమ్మెల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా గురువారం చుంచుపల్లి మండల పరిధిలోని మెయిన్ రోడ్‌లో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా పాల్గొన్న ఎంఎల్‌ఏ మాట్లాడారు. కార్మికుల రక్తతర్పణంతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రప్రభత్వం నాలుగు లేబర్ కోడ్‌లుగా రూపొందించి కార్మికుల పట్ల వివక్ష చూపుతూ వారి పొట్టను కొడుతోందన్నారు. ఈ సమ్మెలో భాగంగా ఎన్నడూ లేని విధంగా సింగరేణి రెగ్యులర్, కాంట్రాక్ట్ కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని, వారితో పాటుగా ఆశాలు, అంగన్‌వాడీలు, పంచాయితీ కార్మికులు, ఆటో డ్రైవర్లు రోడ్డెక్కాడరని, ఇది కేంద్ర ప్రభుత్వ వైఖరికి దేశం తెలుపుతున్న నిరసనన్నారు. దేవుడు

మిగతా 2లో..

# కార్మిక శక్తిని తాకట్టు పెట్టేందుకే లేబర్ కోడ్స్





(మొదటిపేజీ తరువాయి)

మైదానం నుంచి జెడ్పి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు, బ్యాంకు ఉద్యోగ సంఘాలు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతు సంఘాలు సంపూర్ణ మద్దతునిచ్చాయి. పెవిలియన్ మైదానంలో వివిధ కార్మిక సంఘాల అధ్యక్షులు గాదె లక్ష్మీ నారాయణ, నరాల నరేష్‌నాయుడు, కళ్యాణం వెంకటేశ్వరరావు, కె. శ్రీనివాస్, వెంకన్న, ఎండివై పాషా అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, కాంగ్రెస్ నాయకులు నాగండ్ల దీపక్ చౌదరి, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు ఎస్‌కె ఖాసీం, గుండాల కృష్ణ తదితరులు ప్రసంగించారు. బ్రిటీష్ పాలన కాలంలో సైతం కార్మికులు పోరాడి కార్మిక చట్టాలను, హక్కులను సాధించుకున్నారని దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని ఆరోపించారు. 50 కోట్ల కార్మిక హక్కులను ఒక శాతం జనాభా కలిగిన కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు లేబర్ కోడ్స్‌ను తీసుకు వచ్చారని ఆయన తెలిపారు. ఏ ప్రభుత్వం ఇంత వరకు కార్మికులకు అనుకూల చట్టాలు చేయలేదని కార్మికుల పోరాట ఫలితంగానే పాలకులు చట్టాలు తీసుకు వచ్చారని వారు తెలిపారు. ఇప్పటికే ప్రైవేటీకరణ వేగం పెంచిన మోడీ ప్రభుత్వం యావత్ దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే క్రమంలోనే 29 కార్మిక చట్టాలను మార్చారన్నారు. మోడీ తీసుకు వచ్చిన చట్టాలలో సంక్షేమం, హక్కులు లేకపోగా ఆ చట్టాలకు సంక్షేమ చట్టాలని పేరుపెట్టడం నేతి బీరకాయలో నేతి చందమేనన్నారు. తక్షణమే లేబర్ కోడ్‌లను రద్దు చేసి పాత చట్టాలను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెకు వచ్చిన స్పందన చూసిన తర్వాతనైనా తమ నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం మార్చుకోవాలన్నారు. లేని పక్షంలో తగిన ఫలితాన్ని అనుభవించక తప్పదని వారు హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో వివిధ సంఘాల నేతలు కొండపర్తి గోవిందరావు, శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, దొండపాటి రమేష్, వై. విక్రం, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, మోహన్‌రావు, పిల్లి రమేష్, జాకీరుద్దీన్, పోటు కళావతి, పగడాల మల్లేష్, విష్ణువర్ధన్, భూక్యా శ్రీను, సంగయ్య, పాల్వంచ కృష్ణ, రాజేష్, రవి, సైదా, మెరుగు సత్యనారాయణ, పొన్నం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

(మొదటిపేజీ తరువాయి)

పోలయ్యాయి. పోలైన ఓట్లను కట్టలుగా కట్టి తర్వాత లెక్కిస్తారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల లెక్కింపు అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో, ఇల్లందు మున్సిపల్ ఓట్ల లెక్కింపు సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో, అశ్వారావుపేటమున్సిపల్ ఓట్ల లెక్కింపు వ్యవసాయ కళాశాలలో చేపట్టనున్నారు. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి ఓట్ల లెక్కింపు జ్యోతి నిలయం పాఠశాలలో, వైరా మున్సిపల్ ఓట్ల లెక్కింపు పశు గణాభివృద్ధి శాఖ కార్యాలయం, ఏదులాపురం ఓట్ల లెక్కింపు ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో, మధిర మున్సిపల్ ఓట్ల లెక్కింపు పాలిటెక్నిక్ కళాశాలలో, కల్లూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓట్ల లెక్కింపు జరగనుంది.

**బరిలో నిలిచిన అభ్యర్థులు..**

ఏదులాపురం మున్సిపాలిటీలో 32 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కాగా 31 వార్డులకు 108 మంది, వైరా 20 వార్డులకు 80 మంది, సత్తుపల్లిలో 23 వార్డులకు 84 మంది, కల్లూరులో 20 వార్డులకు 71 మంది, మధిరలో 22 వార్డులకు 70 మంది బరిలో నిలిచారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో 60 వార్డులకు గాను 354 మంది, ఇల్లందులో 24 వార్డులకు 107 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా అశ్వారావుపేటలో 22 వార్డులకు 68 మంది పోటీలో ఉన్నారు.

**పటిష్ట భద్రత : కలెక్టర్**

మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. లెక్కింపు ఏజెంట్లకు ప్రత్యేక ద్వారాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. టెలికాన్ఫరెన్స్ ద్వారా లెక్కింపు ఏర్పాట్లపై ఆయన అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెక్కింపు కేంద్రాల్లో మెస్ ఏర్పాట్లు చేశామని అధికారులకు, లెక్కింపు ఏజెంట్లకు, రాకపోకలకు ప్రత్యేక ద్వారాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వంద శాతం వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు ప్రతి ఓటింగ్ కేంద్రంలో రూట్‌మ్యాపు బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. లెక్కింపు గదుల్లో లెక్కింపు సిబ్బంది, అభ్యర్థులు, లెక్కింపు ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని వీరందరికీ పాసులు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో లెక్కింపు ప్రారంభమవుతుందని నిబంధనల ప్రకారం లెక్కింపు జరుగుతుందన్నారు. లెక్కింపు తర్వాత తిరస్కరించబడిన బ్యాలెట్లను సీజ్ చేసి స్ట్రాంగ్ రూముకు తరలించాలన్నారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో రెండు రౌండ్లలో లెక్కింపు పూర్తయ్యేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయనున్నట్లు తెలిపిన కలెక్టర్ విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో సార్వత్రిక సమ్మె విజయవంతం

ప్రజాపక్షం/నేలకొండపల్లి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ, సిపిఐ(ఎం) సీఐటీయూ, ఏఐటీయుసి, టియుసిఐ ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నేలకొండపల్లిలో నిర్వహించిన నిరసన సమ్మె విజయవంతమైంది. ఈ సందర్భంగా నేలకొండపల్లి ప్రధాన సెంటర్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కావెంజర్స్, పెన్షనర్స్ బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భారీ ప్రదర్శనతో కదం తొక్కారు. ఈ సందర్భంగా పగిడికత్తుల రామదాసు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు మరియు సిపిఐ (ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సిఐటియు టియుసిఐ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, రామదాసు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ కేంద్రం లోని మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వారి బతుకుకు భద్రత లేకుండా చేసిందని తీవ్రంగా విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న సమ్మె హక్కుని, కనీస వేతన హక్కుని, కనీస వేతన చట్టాలకు




తూట్లు పొడిచేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారని మండిపడ్డారు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను కార్మిక కర్షకులు, వ్యవసాయ కూలీలు సమైక్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పగిడికత్తుల వెంకటేశ్వర్లు, కాశబోయిన అయోధ్య, రావెల కృష్ణ, మూడు శ్రీను, ఎస్కె ఖాదర్, గార్లపాటి జ్యోతి, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, పెద్దిరాజు నరసయ్య, పెదపాక మల్లేశ్వరరావు, వీరబాబు, చిర్రా బిక్షం, ఆనంద్, కె.వి చారి, కాల్వ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నా వస్తువులు నాకిచ్చెయండి : కాంగ్రెస్ అభ్యర్థి

ప్రజాపక్షం/ అశ్వారావుపేట : అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో 10 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తికి కౌంటింగ్ జరగకుండానే ఓడిపోతున్నామని భయంతో పంపిణీ చేసిన నగదు రూ.2500, బహుమతిగా ఇచ్చిన కుక్కర్, ఇతర వస్తువులు వెంటనే ఇవ్వాలని అభ్యర్థి ముఖ్య అనుచరులు ఓటర్లను బెదిరిస్తూ ఇవ్వాలని అసభ్య పదజాలాలతో దూషిస్తుండటంతో 10 వార్డులోని ఓటర్లు కుక్కర్లు నగదు ఇతర బహుమతులు తీసుకువచ్చి అల్లూరి సీతారామరాజు నగర్ రోడ్డుపై పెట్టి ఆందోళనకు దిగిన సంఘటన గురువారం మున్సిపాల్టీ పరిధిలో జరిగింది. ఓట్ల కోసం తమ చుట్టూ తిరిగి కాళ్ళు వేళ్లపడి బ్రతిమాలి ఇప్పుడు మీరు మాకు ఓట్లు వేయలేదు తిరిగి ఇచ్చేయండి అంటూ అభ్యర్థి అతని ముఖ్య అనుచరులు ఓటర్లను భయపెట్టడంతో గత్యంతరం లేక రోడ్డుపై పడేసి ఆందోళనకు దిగారు. మేము మిమ్మల్ని ఇవ్వమని అడిగామా మీరు వచ్చి మా ఇండ్ల చుట్టూ తిరిగి ప్రాధేయపడి బ్రతిమాలి ఇచ్చారు అని ఓటర్లు తమదైన శైలిలో జవాబు ఇచ్చారు. ఈ విధంగా ఉంటుందని కౌంటింగ్ జరగకముందే మాపై ఆరోపణలు చేయటం బాధ కలిగిస్తుందని ఓటర్లు వాపోతున్నారు. వాస్తవంగా అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు పడలేదని అభ్యర్థి అతని అనచరులు గుర్తించినట్లు తెలుస్తోంది. ఎన్నికల నిబంధనలు చట్టాలు ఈ సంఘటనపై ఏమీ చేస్తాయో వేచి చూడాల్సిందే.

# మోడి పాలనలో కార్మికులు, కర్షకులకు తీరని అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)



మోడికి మాత్రమే దేవుడు కాదని, శ్రీరాముడు ప్రజలందరికీ దేవుడని, ఇదే విషయాన్ని పదేపదే బూచిగా చూపించడం హాస్యాస్పదం అన్నారు. అన్ని రంగాల్లో పనిచేసే వారికి కనీస వేతనాలు పెంచాలని, సింగరేణిలోబొగ్గుబావుల వేలంతో పాటు పలు సంస్థల ప్రైవేటీ కరణను నిలిపేయాలని, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ విధానాలను రద్దు చేసి అందరికీ రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, విత్తన, విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరించుకోవాలని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. అడ్డదారిలో తెచ్చిన నల్లచట్టాలను రద్దు చేయాలని, ఈ సార్వత్రిక సమ్మెతో బిజెపి ప్రభుత్వ తప్పుడు విధానాలపై ప్రజలు, కార్మికులు, కర్షకులకు పూర్తి అవగాహన వచ్చిందని చెప్పారు. ప్రజా, కార్మిక, కర్షక విధానాలు అవలంభించే పాలకులు ఎక్కువ కాలం నిలువలేరని, ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, సహాయ కార్యదర్శులు గెదాద్దు నగేష్, వాసిరెడ్డి మురళీ, గ్రామ పంచాయితీ వర్కర్స్ జిల్లా సహాయ కార్యదర్శి అమర్, అంగన్ వాడీవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి, విద్యానగర్ సర్పంచ్ శాంతిప్రియతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడల్లో సత్తాచాటిన నేలకొండపల్లి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : రాష్ట్ర స్థాయిలో నేలకొండపల్లి మండల సత్తాను చాటాలని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపి, రాష్ట్ర జట్టు కు ఎంపికైన ఐదుగురు కు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. క్రీడాకారులు తీసుకొచ్చిన షీల్డ్ ను అధికారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కప్ లో మండలం, డివిజన్, జిల్లా లో నేలకొండపల్లి ప్రతిభ ను పెంచిన యువత కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నె ల 23,24 తేదిలలో నారాయణఖేడ్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు : ఎంపికైన ప్రవీణ్, గోపికృష్ణ. అజయ్. గోపి. వినయ్ లు ఎంపిక కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర స్థాయి కప్ ను"మండలం కు తీసుకరావాలని సూచించారు. క్రీడాకారుల కు సూచనలు చేసి, విజయం సాధించేందుకు సహకరించిన పీడీ, పీఈటీ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలిన చలపతిరావు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పీడీ, పీఈటీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఏ పాయం చొరవతో కొత్తగుంపులో విద్యుత్ సమస్యకు పరిష్కారం



ప్రజాపక్షం/పినపాక: జానంపేట గ్రామ పంచాయితీ పరిధిలోని కొత్తగుంపు గ్రామంలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యలకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. తరచూ విద్యుత్ అంతరాయాలు, లో వోల్టేజ్ సమస్యలతో గ్రామస్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామస్తులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం దొరకలేదు. ఈ విషయాన్ని స్థానిక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి విద్యుత్ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఎంఎల్ఏ సూచనల మేరకు కొత్తగుంపు గ్రామాన్ని టౌన్ ఫీడర్‌కు మార్చడంతో విద్యుత్ సరఫరా స్థిరంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పోనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, ఏఎల్ఎం మురళి శ్రీకారం చుట్టగా, విద్యుత్ శాఖ అధికారులు సాంకేతిక మార్పులు చేపట్టారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీత జరుపుల రాము, అత్తే లక్ష్మీ నారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్‌రావు, గ్రామస్తులు కందుల జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తుల చేతిలో బంధీ అయిన మోడీ

-సంపన్న వర్గాల కోసమే పాలన
-ప్రజా వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి
-సిపిఐ నేత బాగం, ఏఐటియుసి నాయకులు యూసుఫ్





**ప్రజాపక్షం/ ఖమ్మం :** కార్పొరేట్ శక్తుల చేతిలో మోడీ బంధీ అయ్యారని వారు చెప్పినట్లు పాలన కొనసాగిస్తూ చట్టాలను తీసుకు వస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. దేశంలో పాలన కార్పొరేట్ శక్తుల కోసం, సంపన్న వర్గాల కోసం మాత్రమే సాగుతుందని ఆయన తెలిపారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఖమ్మంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి హేమంతరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టిన మోడీ ఇప్పుడు యావత్ కార్మిక లోకాన్ని, వ్యవసాయ రంగాన్ని తాకట్టు పెట్టాలని చూస్తున్నారని హేమంతరావు ఆరోపించారు. కార్మిక సంఘాలు ఉండి చట్టాలు అమలు చేస్తే ఆశించిన ఫలితం కార్పొరేట్ కంపెనీలకు దక్కదని ఒక కుట్రపూరిత పద్దతుల్లో కార్మిక చట్టాలను రద్దు చేయడంతో పాటు విద్యుత్, విత్తన బిల్లు, విబిజిరాంజీ తదితర చట్టాలను తీసుకు వచ్చారని ఆయన ఆరోపించారు. నాలుగు లేబర్ కోడ్స్‌తో సంక్షేమం లేకపోగా హక్కులు హరించబడుతున్నాయని ఆయన తెలిపారు. ఏఐటియుసి జాతీయ ఉపాధ్యక్షులు యూసుఫ్ మాట్లాడుతూ అనేక ఏళ్ల పాటు పోరాడి సాధించుకున్న హక్కులను మోడీ ప్రభుత్వం తొలగించిందని ఆయన తెలిపారు. ఇప్పుడు కార్మిక చట్టాలను ఏర్పాటు చేసుకునే పని లేదని, హక్కుల కోసం డిమాండ్ చేసే ఆస్కారం కూడా లేకుండా పోయిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ నాయకులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, ఏఐటియుసి నాయకులు శింగు నర్సింహారావు, బిజి క్లెమెంట్, గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, పోటు కళావతి, పగడాల మల్లేష్, పిల్లి రమేష్, పేరబోయిన మోహన్ రావు, పిట్టల మల్లయ్య, జాకీరుద్దీన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపల్ పీఠం ఎవరిది..?

-నేడు తేలనున్న కౌన్సిలర్ల భవితవ్యం
-కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసిన అధికారులు

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో 20వ వార్డులో జరిగిన ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ పార్టీల మధ్య జరిగిన పురపోరులో విజయం ఎవరిని వర్తిస్తుందో మున్సిపాల్ పీఠం ఎవరికి దక్కుతుందో అనే ఉత్కంఠతకు తెర పడనుంది. 20 వార్డుల్లోని గెలుపు గుర్రాల భవిష్యత్తు ఉదయం ప్రారంభమైన ఎన్నికల ఫలితాల్లో తేలనుంది. ఇప్పటికే పెద్ద ఎత్తున వైరా మున్సిపాల్ ఎన్నికలపై జోరుగా బెట్టింగులు కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. వార్డుల వారీగా, చైర్మన్ పీఠంపై ప్రతిఒక్కరూ చర్చించుకోవడంతో పాటు భారీగా బెట్టింగ్‌లు జరుగుతున్నట్లు తెలుస్తుంది. అధికార కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల ఉత్సాహంతో మున్సిపాల్ ఎన్నికల్లో అదే ఉత్సాహంతో పాల్గొంది. ప్రతిపక్ష బిఆర్ఎస్ పట్టు నిలుపుకునేందుకు గట్టిగా పోటీ పడ్డది. ఈ ప్రయత్నంలో ఎవరు విజేతగా నిలుస్తారో ఎవరు ఓడిపోతారు అనే దానిపై నేడు తెరపడనుంది.




**రెండు రౌండ్‌లాగా ఫలితాలు...**

వైరా మున్సిపాలిటీలో జరిగిన నేడు జరగనున్న ఎన్నికల కౌంటింగ్ వద్ద అధికారులు రెండు రౌండ్‌లలో ఫలితాలు వచ్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఒక రౌండ్‌కు 10 వార్డులు, రెండు రౌండ్‌లలో 20 వార్డుల ఫలితాలు బయటికి రానున్నాయి.

# ఎర్రుపాలెంలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** కేంద్ర ప్రభుత్వ కార్మికులకు వ్యతిరేకంగా అవలంభిస్తున్నవిధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండలంలో చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ముందుగా ఎర్రుపాలెంలోని తహాశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందించారు. అనంతరం సిఐటియు నాయకులు మద్దాల ప్రభాకర్‌రావు, రైతు సంఘం జిల్లా నాయకులు దివ్వెల వీరయ్యలు మాట్లాడుతూ కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లు, రైతాంగాన్ని దెబ్బతీసే విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లు, విబిజి రాంజీ చట్టం లాంటి చట్టాలు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయన్నారు. ఈ చట్టాలతో కార్మికుల ఉనికి ప్రశ్నార్థకంగా మారిందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి కార్పొరేటర్లకు మేలు చేసేలా ఉన్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ, అంగన్వాడీ, గ్రామపంచాయీ, మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు మల్లేశ్వరి, నంద్రు సుధారాణి, గంతాల నాగేశ్వరరావు, కొమ్మినేని మాధవి, రవీంద్ర, సీతామహాలక్ష్మి, ఆశమ్మ, నూర్జహాన్, ఆంగోతు వెంకటేశ్వర్లు, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం బసవయ్య తదితరులు పాల్గొన్నారు.




# మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక బస్సులు

**ప్రజాపక్షం/వైరా:** మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి15వ తేదీన వైరా బస్టాండ్ నుండి వైరా మండలం స్నానాల లక్ష్మీపురం జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్‌టిసి మధిర డిపో మేనేజర్ ఆర్.రామయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేది(ఆదివారం) తెల్లవారుజామున ఉదయం 3గంటల నుండి వైరా బస్టాండ్ నందు ప్రతి 15 నిముషాలకు ఒక బస్సు అందుబాటులో ఉంటుందని, అదేవిధంగా ఆ రోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కూడా స్నానాల లక్ష్మీపురం నుంచి వైరాకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదావశకాన్ని వైరా, పరిసర ప్రాంతాల భక్తులు, ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. భక్తులు రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.



## సార్వత్రిక సమ్మెకు పెన్షనర్ల సంఘం మద్దతు




**ప్రజాపక్షం/ఖమ్మం :** సార్వత్రిక సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సమ్మెకు సంఘీభావంగా గురువారం పెన్షనర్ల సంఘం కృషి భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. దేశ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికులు చేస్తున్న ఆందోళనకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమాళ్ల సత్యనారాయణ, కొల్లికొండ శరత్‌బాబు, ఊడుగు వెంకటేశ్వర్లు, ప్రసాదరావు, నాగప్రసాద్, సుధాకర్, హుస్సేన్, రామారావు, అశోక్, వెంకటేశ్వర్లు, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## నేడే మున్సిపల్ ఓట్ల లెక్కింపు




**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీ 31వార్డులకు సంబంధించి పోలైన ఓట్లను నేడు లెక్కించనున్నారు. ఈ మేరకు 6వ డివిజన్‌లోని మేధా మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రక్రియ ఉదయం 8గంటలకు ప్రారంభం అవ్వనుండగా..మొదట బ్యాలెట్‌బాక్స్‌లోని ఓట్లు లెక్కించనున్నారు. 16టేబుళ్ల ద్వారా మొదటి రౌండ్‌లో 15వార్డులు, రెండవ రౌండ్‌లో 16వార్డుల ఓట్ల లెక్కించనున్నారు. మొదటి రౌండ్ 9:30కు, రెండెవ రౌండ్ 11:30కు రానున్నాయి. కాగా ఎన్నికల ప్రక్రియను కేంద్రంలోపల, బైట పెద్ద స్క్రీన్‌ల ద్వారా లైవ్ ఇవ్వనున్నారు. ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా ఇటు ఎన్నికల అధికారులు అటు పోలీస్ అధికారులు పూర్తి బందోబస్తు నిర్వహించనున్నారు.

## సిఎం కప్ జిల్లా పోటీల్లో సత్తా చాటిన మధిర విద్యార్థులు



**ప్రజాపక్షం/మధిర టౌన్ :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సిఎం కప్ పోటీల్లో మధిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం నండూరి విజయశ్రీ తెలిపారు. పాఠశాల విద్యార్థిని భూక్య బిందు బాలికల కబడ్డీ పోటీ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు, అదేవిధంగా లాంగ్ జంప్ పోటీల్లో ఆదూరి రాజేష్ ద్వితీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. సిఎం కప్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి నియోజకవర్గస్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయి ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు పాఠశాల అమ్మ ఆదర్శ చైర్‌పర్సన్ కృష్ణవేణి, ఎంపిపిఎస్ పాఠశాల హెచ్‌ఎం నటరాజకుమారి, ఎస్టీ గర్ల్స్ హాస్టల్ వార్డెన్ జూపూడి సౌజన్య, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు



**ప్రజాపక్షం/మధిర :** మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15వ తేదీన మధిర నుండి దాములూరు కూడలి జాతరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి మధిర డిపో మేనేజర్ ఆర్.రామయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు 15వ తేదీన తెల్లవారుజామున ఉదయం 3గంటల నుండి మధిర బస్టాండ్ నుంచి అందుబాటులో ఉన్నాయని, అదేవిధంగా ఆరోజు రాత్రి స్వామి వారి కళ్యాణం అయిపోయేంత వరకు కడా దాములూరు కూడలి నుంచి మధిరకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మధిర, పరిసర ప్రాంతాల భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భక్తులు రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

## నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/వైరా:** కార్మిక చట్టాల తొలగింపుకు నిరసనగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా వైరాలో టియుసిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పా త బస్టాండ్, బాటిలింగ్ యూనిట్ల వద్ద కార్మికుల హక్కులు పరిరక్షించాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, వై.బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులు కనుమరుగు చేస్తుందని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చిందని, అలాంటి చట్టాలను రదుద చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్యాక్రమంలో జిలా లనాయకులు దర్గయ్య, హనుమంతరావు, నాగేశ్వరరావు, వీరభద్రం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌కుమార్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు



ప్రజాపక్షం/మధిర టౌన్ : మధిర మునిపాలిటీ పరిధిలోని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు గద్దల వినయ్‌కుమార్ అకాల మృతి పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అన్నారు. గురువారం గద్దల విజయ్‌కుమార్ అకాల మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తంచేస్తూ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, అద్దంకి రవికుమార్, షేక్.జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, బొల్లెద్దు రాజేంద్ర, సాలిక సురేష్, మోదుగు బాబు పాల్గొన్నారు.

## కార్మికులకు సమ్మెకు మద్దతుగా సిఐటియు ర్యాలీ



ప్రజాపక్షం/ మధిర టౌన్ : కార్మికుల దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధిర సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘం, కూలీ సంఘం నాయకులు గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టాల వలన కార్మికులకు, రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వెంటనే ఈ చట్టాలను రద్దు చేయాలని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక, కూలీ సంఘాల నాయకులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజాపక్షం/చింతకాని : అక్షయ కంటి ఆసుపత్రి ఖమ్మం వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని చిన్న మండవ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పర్సా రామచంద్ర రావు ప్రారంభించారు. ఈసందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ పేదవారి కోసం ఉచిత కంటి పరిక్షలు ఏర్పాటు చేసిన అక్షయ ఆసుపత్రి వారిని అభినంధించారు. ప్రజలకు కంటి పరిక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తంగిరాల మాదవి, వార్డు సభ్యులు, అక్షయ కంటి ఆసుపత్రి డీవోపి వై ఎన్ రాజు, ప్రోగ్రాం మేనేజర్ కొల్లి అభినయ్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

## చింతకానిలో సార్వత్రిక సమ్మె సక్సెస్



ప్రజాపక్షం/చింతకాని : దేశంలోని కార్మిక శక్తిని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను అమల్లోకి తీసుకు వచ్చిందని చింతకాని సిపిఐ మండలకార్యదర్శి దూసరి గోపాలరావు ఆరోపించారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం చితంకానిలో సిపిఐ ఆధ్వర్యంలో బ్యాంక్ ను మూసివేయించారు. సిఐటీయూ ఆధ్వర్యంలో ప్రధాన సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు చాట్ల రమేష్, బండి పుల్లారావు, కార్యకర్తలు అరికొట్ల ఆనందరావు, మట్టా ప్రసాద్, కనకపుడి నాగరాజు, అన్నపురెడ్డి కనకమ్మ, సిఐటీయూ నాయకులు, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు భావితరాలకి స్ఫూర్తి



ప్రజాపక్షం/వైరా: వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో జై భీమ్ యువసేన ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు చేపట్టిన భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చెంగల పరశురాంతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా దాసరి దానియేలు మాట్లాడుతూ లింగన్నపాలెం గ్రామంలో రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో సుపరిణామమని, భావితరాలకు అంబేద్కర్ ప్రిగహం ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ తోటకూర నాగేశ్వరరావు, గ్రామ శాఖ షేక్ ఖాజా, ముత్తమాల కృష్ణ, కారుమంచి సత్యనారాయణ పాల్గొన్నారు.

## సమ్మె విజయవంతం



ప్రజాపక్షం/గుండాల : కార్మికులకు మరణశాసనంగా తెచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లను రద్దుచేయాలనే డిమాడ్‌తో దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిసమ్మె లో బాగంగా మండల కేంద్రంలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా వివిద సంఘాల నాయకులు మాట్లాడుతూ లేబర్‌కొడ్‌లను రద్దు చేశేవరకు ఉపక్రమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్, అంగన్‌వాడి, ఆశవర్కర్లు కార్మిక సంఘాల యూనియన్లు, సిపిఐ, సిపిఎం, ప్రజాపంథా, న్యూడెమోక్రసి జిల్లా మండలనాయకులు పాల్గొన్నారు.

## స్నానాల లక్ష్మీపురంలో మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు







ప్రజాపక్షం/వైరా: వైరా మండలంలోని స్నానాల లక్ష్మీ పురం గ్రామంలో గల పురాతన రామలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద ఈ నెల15 నుండి 5 రోజులపాటు జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. స్నానాల లక్ష్మీ పురం గ్రామం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వగ్రామం ఈ గ్రామంలో అనాధిగా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క దంపతులు రామలింగేశ్వరస్వామి పరమ భక్తులు తాను ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామానికి, ఈ ఆలయ అభివృద్ధికి కోట్లాది రూపాయలు కేటాయించారు. ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయలు కేటాయించారు. ఖమ్మం జిల్లాలో ఉంటే 15 రోజులకు ఒక్కసారైనా గ్రామానికి వచ్చి అధికార యంత్రాంగాన్ని రప్పించి అక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి తగు సూచనలు చేస్తున్నారు. వైరా నది ఒడ్డున ఉన్న దేవాలయానికి ప్రహరీ, భక్తులకు విశ్రాంతి గదులు, స్నానఘట్టాలు, బాత్‌రూమ్‌లు తదితర నిర్మాణాలు చేస్తున్నారు. జాతర ప్రశస్తిని పెంచే ప్రయత్నంలో భాగంగా ఈ సంవత్సరం నూతనంగా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డా ఉషారాణి పర్యవేక్షణలో వివిద కార్యక్రమాలు జరుగుతున్నాయి. గ్రామం చాలా చిన్నదైనప్పటికి ఆ గ్రామానికి జాతీయ రహదారి నుండి వయా గండగలపాడు మీదుగా ఆర్అండ్‌బి రోడ్డు ఉన్నప్పటికీ అదే జాతీయ రహదారి నుండి కృషి విజ్ఞాన కేంద్రం సమీపం నుండి పంచాయతీ రాజ్‌శాఖ మరో రోడ్డు నిర్మించి మహాశివరాత్రికి దానిని ప్రారంభించనున్నారు. నూతనంగా నిర్మించే పిఆర్ రోడ్లుకు, ఆర్అండ్‌బి విస్తరణకు కోట్లాది రూపాయలు కేటాయించారు. అంతేగాక గ్రామానికి ఒక విద్యుత్ సబ్‌స్టేషన్ కూడా మంజూరు చేయించారు. సోలార్ విద్యుత్ స్టేషన్ కూడా మంజూరు చేశారు. ఇలా గ్రామాన్ని అభివృద్ధిలో ముందుచే ప్రయత్నంలో మహాశివరాత్రి జాతరను కూడా ఉపయోగిస్తున్నారు.

## సమస్యల వలయంలో ఏకలవ్య పాఠశాల..!







ప్రజాపక్షం/గుండాల : గిరిజనవిద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు కనీస నీటిసౌకర్యం లేకపోగ , విద్యార్థులు అరకొర సౌకర్యల నడుమ విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. గురువారం నాలుగువందలకు పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలో ముగ్గురు పురుషులు ముగ్గురు మహిళలు వంటమనుషులుగా పనిచేస్తున్నారు పాఠాశాల ప్రిన్స్‌పాల్ యాజమాన్యం వారినిని స్వీపర్స్‌గా, బాత్‌రూమ్స్ క్లీనర్స్‌గా వాడుకొంటు ఇబ్బందులకు గురిచేయడంతో గురువారం వర్కర్స్ పాఠశాల గేట్ ముందు నిలబడి ఆందోళన చేపట్టారు. గంట అటుఇటు అయిన ఆఫ్‌సెంటు వేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా నిర్మించిన ఈ పాఠశాల పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాకముందే మామకన్నులో ఉన్న పాఠశాలను నూతన పాఠశాలకు షిఫ్ట్ చేయడంతో అపరిశుభ్రంగా ఉంది, దీనితోపాటు మంచినీటికోసం వేసిన మూడుబోరు బావుల విద్యుత్ మోటార్లు కాలిపోయి 15రోజులు కావస్తున్న యాజమాన్యం పట్టించుకోవడంలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అరకొర మిషన్‌భగీరథ నీటితో కాలకృత్యాలు తీర్చుకోవాల్సిన దుస్థితి ఇక్కడ నెలకొందని పేర్కొన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి సమస్యతో పాటు వర్కర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తిప్పి కొట్టండి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య**






ప్రజాపక్షం/ఆళ్లపల్లి: దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం ఏఐటియుసి, సిఐటియు ఆళ్లపల్లి మండల సమితి ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని, దానిలో భాగంగానే ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. ఈ దేశ ప్రజల, కార్మికుల సంక్షేమం కంటే, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే వీరికి ముఖ్యమన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెల ఫలితంగా అమలుకు పూనుకోని కేంద్రం 2025 నవంబర్‌లో నోటిఫై చేసి, 2026 ఏప్రిల్ నుండి అమలుకు సిద్ధమవుతుందన్నారు. కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గం కట్టు బానిసలుగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కొమరం హన్మంతరావు, కసనబోయిన నరేష్, గొగ్గల రాజేందర్, పూనెం సుజాత, ఏఐటియూసి నాయకురాలు అరుణ, సర్సమ్మ, నాగమణి, సిఐటియు నాయకురాలు సుగుణ, కృష్ణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**- ఉదయం 8 గంటల నుండి మొదలుకానున్న లెక్కింపు**



ప్రజాపక్షం/పాల్వంచ : ఈ నెల 11న, జరిగిన కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ ఎన్నికల ఫలితాలు నేడు వెల్లడికానున్నాయి. అందుకు పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో తగిన ఏర్పాట్లు చేశారు.గ్రౌండ్‌ఫ్లోర్, మొదటి, రెండవ అంతస్థులలో లెక్కింపు కోసం అధికారులు సిద్ధం చేశారు. ఉదయం 8 గంటల నుండి లెక్కింపు చేపట్టనున్నారు. కళాశాలలో చేపట్టిన ఏర్పాట్లను మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ కే. సుజాత గురువారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియకు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం 13వ, తేదీ కౌంటింగ్ ఉంటుందన్నారు. కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్‌కు సంభంధించి స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కింపునకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని చెప్పారు. గ్రౌండ్, మొదటి, రెండవ అంతస్థులలో మొత్తం 60 డివిజన్‌లకు సంభంధించిన ఒకే దఫా కౌంటింగ్ నిర్వహిస్తామన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 1 నుండి 19 వరకు, మొదటి 20 నుండి 39 అంతస్థులో రెండవ అంతస్థులో 40 నుండి 60 డివిజన్‌ల కౌంటింగ్ ఉంటుందన్నారు. దీనికి కావలసిన కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లను అటాట్‌మెంట్ ఇవ్వటం జరిగిందన్నారు. 180 మంది కౌంటింగ్ స్టాఫ్‌తో పాటుగా రిజర్వ్‌గా మరో 40 మంది సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. పూర్తి ఫలితాలు మధ్యాహ్నం వరకు వెలువడుతాయని పేర్కొన్నారు. పాల్వంచ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు.

## అక్రిడేషన్ ఉన్నవారికి మాత్రమే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతి

**వైరా మున్సిపల్ కమీషనర్ యు.గురులింగం**



ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ రెండో సాధారణ ఎన్నికలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయని, అందుకు సహకరించిన అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులకు మున్సిపాల్ కమీషనర్ యు.గురులింగం ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జరగనున్న ఎన్నికల లెక్కింపు స్థానిక పశువైద్యశాఖ ఉన్న రైతు శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. పలితాలను, అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు మీడియా పాయింట్ వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డు ఉన్నవారిని మాత్రమే కౌంటింగ్ హాల్‌లోకి అనుమతి ఇస్తామని కమీషనర్ స్పష్టం చేశారు. మొత్తం 20 వార్డుల లెక్కింపు రెండు రౌండ్‌లలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. 1 నుండి 10వ వార్డు వరకు మొదటి రౌండ్, 11 నుండి 20వ వార్డు వరకు రెండో రౌండ్‌గా ఉంటుందని తెలిపారు. మొత్తం 10 ఏర్పాటు చేశామని, ఒక్కో రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, సూపర్‌వైజర్, మరొకరు నలుగురు ఉంటారని కమీషనర్ తెలిపారు. కౌంటింగ్ ప్రతి టేపతి సిసి కెమెరాలు, స్ట్రాంగ్ రూమ్‌కు మూడు సిసికెమెరాలు అమర్చినట్లు మొత్తం 18 సిసి కెమెరాలు అమర్చినట్లు ఆయన తెలిపారు. కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని వైరా ఎస్పై రామారావును కోరినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి, అతని ఏజెంట్ ఇద్దరు మాత్రమే రిటర్నింగ్ అధికారి నుండి పొందిన ఐడి కార్డు ద్వారా మాత్రమే లోపలకు రావాల్సి ఉంటుందని కమీషనర్ తెలిపారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం



ప్రజాపక్షం/కల్లూరు: కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కల్లూరులో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు సభలు, సమావేశాలు, ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించారు. నాలుగు కార్మిక కోడులు అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు గురువారం పోరుబాట పట్టారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసేందుకు వ్యవసాయ రంగానికి హాని కలిగించేందుకు తీసుకొచ్చే విధానాలను చట్టాలను ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ వాటి రద్దుకు సర్కారుపై ఒత్తిడి తెచ్చేందుకు దేశవ్యాప్త సమ్మె జరిగింది. ఏకపక్ష నిర్ణయాలతో సర్కారు దూకుడుని అడ్డుకుంటామని వేము రాంబాబు అన్నారు. పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, ప్రతి నెల 26,000 వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐటియుసి నాయకులు దామాల దయాకర్ రావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు రాజశేఖర్, కార్యదర్శి మల్లేష్, వివో ఏల సంఘం నాయకులు కృష్ణవేణి, మధ్యాహ్న భోజన సంఘ నాయకులు వెంకటలక్ష్మి, ఆసుపత్రి కార్మికులు వంశీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చంద్రుపట్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికులు సమావేశం జరిగింది. కెనరా బ్యాంకు కేంద్ర సహకార బ్యాంకు వద్ద ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బందికి మద్దతుగా సమ్మె జరిగింది.

## కేరింతల నడుమ బ్రిలియంట్‌లో వీడ్కోలు సభ





ప్రజాపక్షం/బూర్గంపాడు: స్థానిక సారపాకలో గల బ్రిలియంట్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సభ గురువారం ఏర్పాటు చేశారు. కార్యక్రమం ముందుగా వందేమాతరం గీతం ఆలపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు వారి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ ఏజెన్సీలో సూదూరా ప్రాంతాలకు వెళ్లలేక పోయిన మాలాంటి వాళ్ళ కోసం బ్రిలియంట్ కాలేజ్ స్థాపించి, స్టేట్ ర్యాంకులతో నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా మాలోని నైపుణ్యాలను గుర్తించి మాకు ఎంతో నమ్మకాన్ని కలిగించిన చైర్మన్ బిఎన్ఆర్‌కు కృతజ్ఞతలను తెలియజేస్తున్నామని అన్నారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకున్న ప్రతి ఒక్కరు టాప్ కాలేజ్‌లలో , యూనివర్సిటీలలో చదివి అత్యున్నత స్థాయికి చేరుకుంటున్నారని, మీరు కూడా ఉన్నత లక్ష్యాలతో ముందుకెళ్లాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, దానికి బ్రిలియంట్ విద్యాసంస్థలు ఎప్పుడు వెన్నంటూ ఉంటుందని తెలిపారు. అనంతరం కాలేజ్ పూర్తి అయి వెళ్తున్నటువంటి ద్వితీయ సంవత్సరం విద్యార్థులందరు బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎన్ఆర్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో హెడ్మిసెస్ స్వర్ణకుమారి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి




ప్రజాపక్షం/చంద్రుగొండ: కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని అఖిలపక్ష నాయకులు ఎస్‌కె ఉమర్ పెద్దిని వేణు అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం స్దానిక ప్రధాన సెంటర్‌లో అంగన్వాడీ వర్కర్లు, ఆశ వర్కర్లు న్యూడెమోక్రసీ సిపిఎం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టటానికి కంకణం కట్టుకుందన్నారు. ఆశా వర్కర్లకు అంగన్వాడీ వర్కర్లకు వేతనాలతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలన్నారు. ప్రతి కార్మికులకు నెలకు 26వేల వేతనం ఇవ్వాలన్నారు. ఏఎన్ఎంలకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు అంగన్వాడీ ఆశా వర్కర్లు ఆటో యూనియన్ నాయకులు వెంకట్రావు, అన్వర్, పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం



ప్రజాపక్షం/కారేపల్లి: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా మాదారం గ్రామంలోని డోలమైట్, బ్యాంకులు, ఆటో కార్మికులు, గ్రామ పంచాయితీ కార్మికులు, స్వచ్ఛందంగా సమ్మె చేసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగా ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని అన్నారు. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు రాయల రామారావు, వీరు నాయక్, సిపిఐ నాయకులు పోతనబోయిన సహదేవ్, పోతనబోయిన రవి, షేక్ జానీ, అజ్మీర బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే వధూవరులకు ఆశీర్వాదం



ప్రజాపక్షం/బూర్గంపాడు: మండల పరిధిలోని సోంపల్లి గ్రామ పంచాయితీలో గల పండగ రాములు, జ్యోతి దంపతుల కుమార్తె దివ్య, రాజేష్‌ల నిశ్చితార్థం వేడుకకు మాజీ జెడ్‌పిటిసి కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. ఈసందర్భంగా కాబోయే నవవధువరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మోరంపల్లిబంజర్ మాజీ వార్డు సభ్యులు కామిరెడ్డి పద్మ, గ్రామ కమిటీ అధ్యక్షులు బోరెం శ్రీను, బిఆర్ఎస్ నాయకులు ధనుగూరి నాగేశ్వరరావు, ప్రజాపక్షం బూర్గంపాడు మండల రిపోర్టర్ బర్ల జోషి, మాజీ జెడ్‌పిటిసి భూపల్లి నర్సింహారావు, గ్రామ పెద్దలు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి గుడి ప్రహరి నిర్మాణానికి విరాళం



ప్రజాపక్షం/కారేపల్లి: అప్పాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని తులిస్యతండా గ్రామం శ్రీ అభయ ఆంజనేయ స్వామి గుడి ప్రహరి నిర్మాణం కొరకు అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్ రూ 20వేలు, ఒక ట్రిప్పు ఇసుక డొనేట్ చేశారు. అదే విధంగా బానోత్ మంగీలాల్, రాంబాయి దంపతులు రూ 10వేలను, బానోత్ రాములు కుమారుడు బానోత్ శ్రీను రూ 5వేలను సర్పంచ్, గ్రామస్తుల సమక్షంలో గుడి నిర్మాణా ధాత ఎస్ ఎన్ నాయక్‌కి విరాళంగా అందించారు. ఈసందర్భంగా గుడి నిర్మాణాధాత కృతజ్ఞతలు తెలిపారు.

## లాలయ్య కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/కారేపల్లి: మండల కేంద్రంలోని రజక కాలనీకి చెందిన జూపల్లి లాలయ్య(42) ఇటీవల ఇల్లందు కరెంట్ ఆఫీస్ ఏరియా దగ్గర ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్‌కు గురై మరణించారు. కాగా గురువారం ఆకస్మాత్తుగా విద్యుత్ షాక్‌తో మృతి చెందిన లాలయ్య కుటుంబాన్ని వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు లకావత్ గిరిబాబు పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి మరణం చాలా బాధాకరమని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని తెలిపారు.

## తెలగారంలో విద్యుత్ ప్రజాబాట




ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని తెలగారం గ్రామంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమాన్ని తల్లాడ ఎడిఇ ఎన్.సతీష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ భద్రతపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎఇ రాయల ప్రసాద్, తెలగారం గ్రామ సర్పంచ్ కాళోజీ, గ్రామ ప్రజలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం

## సింగరేణిలో మద్దతు తెలిపిన కార్మిక వర్గం



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో సింగరేణి ఉద్యోగులందరూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణిలో ఉన్న జాతీయ సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు బ్లాక్ లను కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకే కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రానికి బంగారంగా ఉన్నటువంటి సింగరేణి సంస్థను కాపాడుకోవాలని స్వచ్ఛందంగా ఉద్యోగులు విధులకు హాజరు కాకుండా సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెతో కేంద్రానికి గుణ పాఠం రావాలని సత్తుపల్లి సింగరేణి ఐక్య కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తీగల క్రాంతికుమార్, కోటి, సముద్రాల సుధాకర్, దండు ఆదినారాయ , ఆంజనేయులు, చంద్రశేఖర్, సంపత్, శరత్ అన్నారు. కార్మిక చట్టాలను లేబర్ కోడ్ లు గా మార్చి పారిశ్రామిక ప్రగతిని దెబ్బతీయడానికి ఉద్యోగుల హక్కులను కాలరాయడానికి కేంద్రం నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ఈ లేబర్ కోడ్ ల మూలంగా ఉద్యోగ భద్రత ఉండదని కార్మిక వర్గం కోసం పోరాటం చేసే కార్మిక సంఘాలు లేకుండా పోతాయని బొగ్గు పరిశ్రమలు పూర్తిగా ప్రైవేటు పరం అవుతాయని పేర్కొన్నారు. కార్మిక వర్గానికి నష్టం కలిగే విధంగా విచ్చలవిడిగా చట్టాలను తీసుకొచ్చి బొగ్గు పరిశ్రమలు లేకుండా చేయడం సరికాదన్నారు. వంద సంవత్సరాల నాటి చట్టాలను లేబర్ కోడ్ గా మారడం అంటే పూర్తిగా ఉద్యోగుల హక్కులను కాలరాయడమే, సింగరేణి ఉద్యోగుల హక్కులను కాలరాయడమే అన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అదాని, అంబానీల కోసం పాటుపడుతున్నారని వారు మండిపడ్డారు. సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు రామారావు, నాగేశ్వరరావు, బాలాజీ, ఏఐటీయూసీ నాయకులు సూర్య ప్రకాష్, నరసింహారావు, భరణి, కిషోర్ , ప్రసాద్ , రఘువీర్ , పి.పి రాజు ,సంపత్ , కార్తీక్ ఇతర యూనియన్ నాయకులు ,కార్యకర్తలు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పోరులో ఎవరిధీమా వారిదే..

**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** నూతనంగా ఏర్పడ్డ అశ్వారావుపేట మున్సిపల్ ఎన్నికల్లో మేము గెలుస్తామంటే మేము గెలుస్తామని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మున్సిపాలిటీ కార్యాలయంపై తమ జెండా ఎగరవేస్తామంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. నేడు జరగబోయే మున్సిపాలిటీ కౌంటింగ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ 18 సీట్లు సాధిస్తామని చెప్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ సైతం తమ పార్టీకి చెందిన అభ్యర్థులే పెద్ద మొత్తంలో గెలుస్తారని మున్సిపాలిటీ తమ పార్టీ చేజెక్కించుకుంటుందని అంటున్నారు. ఇరు పార్టీలకు చెందిన అభ్యర్థులు ఆశల పల్లకిలో వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. సిపిఐ పార్టీ 19వ వార్డులో బిజెపి 17వార్డులో అభ్యర్థులుసైతం గెలిచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను బరిలో దింపి హోరాహోరీ ప్రచారాలు నిర్వహించాయి. బుధవారం జరిగిన పోలింగ్‌లో ఎవరికి వారు ఓట్లు తమకే వేశారని ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. మొత్తం 22 వార్డుల్లో 78మంది అభ్యర్థులో పోటీలో నిలిచారు. 16,859 ఓట్లు ఉండగా 13వేల ఓట్లులోపు పోలయ్యాయి. మొత్తం గా 70.20శాతం ఓట్లు పోలవ్వగా సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరిగింది. అనంతరం పోలీంగ్ బాక్స్‌లను స్థానిక వ్యవసాయ కళాశాలలో భారీ బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. నేడు ఉదయం నుండి 22 వార్డులకు చెందిన ఓట్లు ఒకే రౌండ్‌లో లెక్కింపు జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా మున్సిపాలిటీ చేజేక్కించుకోవాలనే ఆశయంతో పెద్ద ఎత్తున ఆర్థిక బలం రాజకీయ బలంతో పాటు చీరలు, బహుమతులు సైతం పెద్ద ఎత్తున పంపిణీచేశారు. అదేరీతిలో బిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ సైతం ఆర్థిక బలాన్ని ఓటర్లకు ఇచ్చి బల నిరూపణ చేసుకున్నారు. కాని అన్ని పార్టీల్లోను ఓటర్ల నాడి తెలియక ఆశల పల్లకిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలు మేము అంటే మేము గెలుస్తాం అంటూ బహిరంగంగా చెప్పుతూ ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఓటర్ దేవుళ్లు మాత్రం ఏ పార్టీకి పట్టం కట్టనున్నారో మరో 12గంటలు గడిస్తే పూర్తిగా తెలుస్తుంది.

# కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఉద్యమించాలి




**ప్రజాపక్షం/ తల్లాడ :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా జాతీయ కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ పిలుపులో భాగంగా గురువారం తల్లాడలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించారు. స్థానిక పత్తి మార్కెట్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ కార్మిక ప్రదన్శన నిర్వహించటం జరిగింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, టియుసిఐ సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్.లాల్మీయా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మి చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా 4 లేబర్ కోడ్‌లుగా మార్చారని అన్నారు. అదేవిధంగా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని రద్దు చేసి విబిజి రామ్ జి పథకంగా మార్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందన్నారు. కార్మికుల, శ్రమ జీవుల హక్కులను ఒక్కొక్కటిగా తొలగిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికలోకం పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, కర్షక వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి తమ హక్కుల కోసం పోరాడి తెచ్చుకున్న చట్టాలను యదావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాత భాస్కర్‌రావు, నల్లమోతు మోహన్‌రావు, షేక్. మస్తాన్, సత్తెనపల్లి నరేష్, చిర్రాల లింగయ్య, తాళ్ల రాణి, టియుసిఐ నాయకులు డి.రమణ, రాఘవ, సిహెచ్ నరేష్, టి.శ్రీను, వెంకటేశ్వర్లు, హామాలీ సంఘం నాయకులు జి.కృష్ణ, డి.కృష్ణయ్య, రైతులు పాల్గొన్నారు.

# గౌడ సంఘ భవనానికి రూ. 5కోట్లు మంజూరు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.5కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ తెలిపారు. గురువారం వీడియోస్ కాలనీలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో తెలంగాణ గౌడ సంఘం, గోపా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తదితరులు మాట్లాడుతూ ఖమ్మం నియోజక వర్గ పరిధిలోని మండల కేంద్రమైన రఘునాథపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం గతంలో 29 కుంటల భూమిని గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కేటాయించడం జరిగిందన్నారు. అట్టి భూమిలో గౌడ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ఇప్పుడు ప్రభుత్వం ఐదు కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవో జారీ చేసిందన్నారు. నిధుల విడుదలకు కృషి చేసిన గౌడ సంఘానికి, సహకరించిన మంత్రులకు, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సమావేశంలో గోపా జిల్లా అధ్యక్షులు డా॥ బొల్లికొండ శ్రీనివాసరావు, వడ్డెబోయిన నర్సింహారావు, తెలంగాణ గౌడ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న, నెహ్రూ, రుద్రగాని ఉపేందర్, మార్కం లింగయ్య, డా॥ నారగాని రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ సురేష్ కుటుంబానికి ఆర్థిక సాయం



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండల మన ప్రగతి రిపోర్టర్ అద్దంకి సురేష్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ సంఘం తల్లాడ మండల కమిటీ ఆ కుటుంబానికి అండగా నిలిచి సురేష్ కుటుంబానికి రూ.20వేలు తక్షణ సాయంగా అందించారు. అదేవిధంగా చిన్న పిల్లలు ఉండటంతో చదువు అందిస్తామని హామీ ఇచ్చారు. ఐజేయు మండల కమిటీ గౌర అధ్యక్షులు టికే.ప్రసన్నన్ యూనివర్సల్ విద్యాలయంలో ఇద్దరు చిన్నారులకు 10వ తరగతి వరకు ఉచిత విద్యను అందించే విధంగా హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో కూడా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండి.బహుదూర్, దేవబత్తిని సీతారాములు, గౌరవ అధ్యక్షులు టికే.ప్రసన్నన్, దాసరి శ్రీనివాసరావు, మండల కమిటీ బాధ్యులు గొడ్ల బాబురావు, ఇస్నపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, గోడ్ల నర్సింహారావు, గొల్లమందల ప్రేమ్‌కుమార్, బోనాసి శ్రీనివాసరావు, కాంపాటి రవి, వేము విజయ్, రేగళ్ల శ్రీనివాసరావు, కొత్తపల్లి విజయ్ పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలి




**ప్రజాపక్షం/ బోనకల్ :** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని ఎఐటీయూసి, సిఐటియు నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్వార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో పై సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతులు, కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా చట్టాలను మార్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరిని మాని కార్మికులు, రైతు చట్టాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసి, సిఐటియు నాయకులు, కార్మిక సంఘం, అను బంధ సంఘల నాయకులు పాల్గొన్నారు.

# తీర్థాల జాతరకు ప్రత్యేక బస్సులు

## -ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని తీర్థాల కూడలి జాతరకు టిజిఎస్ఆర్టిసి ఖమ్మం డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శివప్రసాద్ గురువారం తెలిపారు. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 14న శనివారం సాయం త్రం నుంచి ఖమ్మం పాతబస్టాండ్, కాల్వొడ్డు నయాబజార్ స్కూల్ వద్ద నుంచి 25 ప్రత్యేక బస్సు లు నడపడనున్నట్లు ఆయన తెలిపారు. ఈ బస్సులు మొత్తం 200 ట్రిప్పులు తిరుగుతా య న్నారు. ఈ ప్రత్యేక బస్సులన్నీ కామంచికల్ మీదుగా తీర్థాల శివాలయం వరకు భక్తులను తీసుకెళ్తాయన్నారు. జాతరకు భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని అంచనాతో ప్రయాణికు లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఛార్జీ పెద్దలకు రూ. 30, పిల్లలకు రూ. 20 మాత్రమే అన్నారు. భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టిసి బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని డిపో మేనేజర్ శివప్రసాద్ కోరారు.

# నేడు ఖమ్మం రీజియన్‌లో మేథో మదనం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఖమ్మం రీజియన్ అభివృద్ధిపై నేడు మేథోమదన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖమ్మం రీజినల్ మేనేజర్ ఎ. సరిరామ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు ఖమ్మం నూతన బస్టాండ్‌లో నిర్వహించే మేథోమదన కార్యక్రమంలో ఖమ్మం రీజియన్‌లో గల అధికారులతో కలిసి సంస్థ అభివృద్ధి దిశగా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించనున్నామన్నారు. మేథో మదన కార్యక్రమంలో ముఖ్యంగా ఆదాయ వనరుల పెంపు, సామగ్రి, సిబ్బంది, నిర్వహణకు సంబంధించిన ఖర్చుల తగ్గింపు, ఆపరేషన్లలో లోపాలను తగ్గించి సమర్థత పెంపు, నిర్దారక వ్యయ నియంత్రణ, ఆదాయ లీకేజీల నివారణ, ఆటోమేషన్, ఆవిష్కరణలు, యాంత్రీకరణ అవకాశాల అన్వేషణ వంటి అంశాలపై చర్చించనున్నామన్నారు. డిపో మేనేజర్లు, ట్రాఫిక్, మెయింటినెన్స్ సూపర్‌వైజర్లు, ఏడిసిలు, ఇతర విభాగాధిపతులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపి సంస్థ ఆర్థికస్థితి మెరుగుదలకు సహకరించాలని ఆర్ఎం తెలిపారు.

# మున్సిపల్ ఓట్ల లెక్కింపుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కల్లూరు డివిజన్‌లో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా మూడు అంచెల భద్రతా వ్యవస్థను అమలు చేసినట్లు ఎసిపి వసుంధర యాదవ్ గురువారం తెలిపారు. అన్ని కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24×7 పోలీసు నిఘా ఏర్పాటు చేశారు. కౌంటింగ్ హాళ్లలో అనధికార వస్తువులకు నిషేధం విధించడంతో పాటు, చెల్లుబాటు అయ్యే ఐడీ ఉన్నవారికే ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. ట్రాఫిక్ మళ్లింపులు, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేయగా, నియమావళి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**ప్రజాపక్షం/మణుగూరు:** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, పాత కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 న ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మణుగూరు ఏరియాలోని అన్ని రంగాల కార్మిక వర్గం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మెలో పాల్గొన్నారు. మణుగూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సమస్యలతో కూడిన వినతిపత్రం తహసిల్దార్ కి అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల యొక్క శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని, దానిలో భాగంగానే ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. వీటిని తిప్పికొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మిక వర్గం మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రద్దు చేసేంతవరకు రైతాంగ పోరాట స్ఫూర్తితో రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, వెలగపెల్లి. జాన్, గడ్డం. వెంకటేశ్వర్లు, జి. శ్రీను, ఏ. చంద్రం, పి. భద్రం, దుగ్యాల సుధాకర్, మున్నా లక్ష్మీ కుమారి, జక్కుల రాజబాబు, నెల్లూరు. నాగేశ్వరరావు, సాయి, మంగీలాల్, రాధ, మిట్టపల్లి. రాజేందర్, పి. సంజీవరెడ్డి, మల్లెల. రామయ్య, బత్తుల లక్ష్మ ణ్, రాయల ప్రసాద్, రాయల బిక్షం, జంగం మోహన్ రావు, ఇమాంబి, గట్టమ్మ, యాకూబ్, చక్రపాణి, సంపత్, మంగమ్మ, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు సంయుక్త కిసాన్ మోర్చా తమ సంపూర్ణ మద్దతు తెలియజేసి సమ్మెలో పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో 163 బిఎన్ఎస్ అమలు

**- సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదు**
**- లెక్కింపు కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు**
**- ఎస్‌పి రోహిత్ రాజ్**



**ప్రజాపక్షం/కొత్తగూడెం :** ఎన్నికల లెక్కింపు సందర్భంగా కౌటింగ్ కేంద్రాల వద్ద శుక్రవారం గట్టి పోలీస్ బందోబస్తుతో పాటు 163 బిఎన్ఎస్ చట్టం అమల్లో ఉంటుందని ఎస్పి రోహిత్ రాజ్ అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచెల భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, ర్యాలీలకు ఎలాంటి అనుమతి లేదని, డిజేల వినియోగం, బాణా సంచా కాల్చడం వంటివి కూడా నిషేదం అన్నారు. నిబంధనలు ఉల్లగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట బందోబస్తు ఉంటుందని, ఓట్ల లెక్కింపు పరిసర ప్రాంతాలు డాగ్ స్క్వాడ్, బాబు స్క్వాడ్స్ నితరంతర తనిఖీలు ఉంటాయని చెప్పారు. నిషేదత వస్తువులు కౌటింగ్ సెంటర్లలోనికి తీసుకురాకూడదని, తనిఖీలు చేసే పోలీసులకు సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారులు జారీ చేసే గుర్తింపు కార్డులు ఉన్న వారు మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సిపిఐ జులూరుపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని దానిలో భాగంగానే ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చింది అన్నారు. వేతనాల కోడ్ ను 2019 లో, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 సెప్టెంబర్ లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలందరూ వీటిని వ్యతిరేకిస్తూ పార్లమెంటును బైకాట్ చేసిన సందర్భంలో, దేశం మొత్తం కరోనా కష్టకాలంలో ఉండగా పార్లమెంటులో ఆమోదింప చేసుకున్నారని అన్నారు. ఈ దేశ ప్రజల, కార్మికుల సంక్షేమం కంటే, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే వీరికి ముఖ్యమన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల ఫలితంగా అమలుకు పూనుకోని కేంద్ర ప్రభుత్వం 2025 నవంబర్ లో నోటిఫై చేసి, 2026, ఏప్రిల్ నుండి అమలుకు సిద్ధమవుతుందన్నారు. ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మిక హక్కులు కాల రాయబడతాయి అన్నారు. వీటిని తిప్పకొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. లేకపోతే కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గం కట్టు బానిసలుగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్‌కె. నాగుల్ మీరా, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా, ఎల్లంకి మధు, కంచర్ల రాఘవేంద్రరావు, నిమ్మటూరి లచ్చయ్య , పత్తిపాటి మహేష్ బరగడ రమేష్ గార్లపాటి బద్రి ఎస్కె బుడెన్ పాషా పసుపులేటి పవన్, ఎస్కె అన్వర్, వంశీ, వెంకటేష్, సురేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాలునికి కొండంత అండగా నిలిచిన భద్రాచలం ప్రభుత్వాస్పత్రి

**- గిరిజన పిల్లవాడికి ఊపిరి పోసిన వైద్యులు**
**- అభినందించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన గిరిజన బాలుడు మృత్యువుతో పోరాడుతూ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చేరి క్షేమంగా ఇంటికి చేరుకున్న ఘటన స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా కిష్టారం గ్రామానికి చెందిన రెండున్నరేళ్ల మల్లం నరేష్ అనే గిరిజన బాలుడు తీవ్రమైన ఆయాసం, పొట్ట ఉబ్బడం, శరీరంపై మచ్చలు, తీవ్ర బలహీనతతో బాధపడుతూ ఈనెల 5వ తేదిన భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చేరాడు. ఆ బాలున్ని పరీక్షించిన వైద్యులు పరీక్షించి రక్త పరీక్షలు చేశారు. ఆ బాలునిలో కేవలం 1 గ్రాము రక్తం మాత్రమే ఉందని, గోల్డెన్ హావర్‌లో ఎటువంటి ఆలస్యం చేయకుండా వెంటనే చికిత్సలు ప్రారంభించారు. రక్త శాతాన్ని 8 గ్రాములకు పెంచి బాలుని ప్రాణాలు కాపాడారు. ఇలాంటి వైద్య సేవలు కేవలం హైదరాబాద్ నీలోఫర్ లాంటి పెద్ద ఆస్పత్రిలోనే అందిస్తారు. కానీ భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో ఇలాంటి అరుదైన కేసును తీసుకున్న వైద్యులు బాలుని ప్రాణాన్ని కాపాడారు. డిహెచ్ఎస్ రవిబాబు ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బాలున్ని, చికిత్సలు చేయించిన వైద్య బృందాన్ని పిలిపించుకుని ప్రత్యేకంగా అభినందించారు. తల్లిలేని బాలున్ని ఆరేళ్ల అక్క అక్కున చేర్చుకున్న విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ ఆ అక్క తమ్ముళ్లను ఆప్యాయంగా పలుకరించి భరోసా కల్పించారు. బలు బరవర్ధకమైన పోషక పదార్థాలు అందించారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పుసుగూడెం ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. . ఈకార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి మాలోత్ రావుజ, నాయకులు జగ్గ వెంకటేశ్వర్లు, శ్రీదేవి, సావిత్రి, వీరభద్రం, ఎంపీ యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**ప్రజాపక్షం/కరకగూడెం:** 44 కార్మిక చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోడ్లతో కార్మికులకు మరణ శాసనాన్ని రాయాలని చూస్తున్న మోడీ నీ గద్దె దించే వరకు కార్మిక కర్షక ఐక్య పోరాటాలు ఆగవని మోడీ నిరంకుశ విధానాలపై కార్మికులకు ఉన్న వ్యతిరేకత దేశవ్యాప్త సమ్మెతో మరో సారి ప్రపంచానికి తెలిసిందని సిఐటియు మండల కన్వీనర్ కొమరం కాంతారావు స్పష్టం చేశారు. దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మె కరకగూడెం మండలం లో విజయవంతమైంది. సమ్మెతో అన్ని స్కీం వర్కర్లైన ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన ప్రభుత్వ శానిటేషన్ గ్రామపంచాయతీ కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో కార్మిక ప్రదర్శన నిర్వహించి సమ్మెను విజయవంతం చేశారు. అనంతరం తాసిల్దార్ వట్టం కాంతారావు కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారుఈ కార్యక్రమంలో అంగన్వాడి రంగం నాయకులు భవాని, స్వరూప, సుజాత, శిరీష, మంగతాయారు గ్రామపంచాయతీ రంగం కార్మికులు గుమ్మడవెల్లి కృష్ణ ధనుంజయ్ చర్ప సాంబశివరావు, రమాదేవి ,సావిత్రి , మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పిండిప్రోలు ప్రభుత్వ కళాశాల ప్రాంగణం పరిశుభ్రం



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** మండల పరిధిలోని పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న పనులను జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ పరిశీలించారు. వచ్చే నూతన విద్యా సంవత్సరానికి విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలని విద్యార్థులు క్రీడలు నిర్వహించుకునేందుకు క్రీడా ప్రాంగణాన్ని శుభ్రపరచాలని ఆమె గ్రామపంచాయతీ సర్పంచి కామల్ల సువార్త పంచాయతీ పాలక మండలి సభ్యులకు తెలియజేయడంతో పంచాయతీ కార్యదర్శి టి.రాము కళాశాల క్రీడా ప్రాంగణాన్ని శుభ్రపరిచేందుకు గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు డోజర్ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించారు. కళాశాల ప్రాంగణంలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రం చేస్తున్నట్లు పంచాయతీ సర్పంచ్ కామల్ల సువార్త తెలిపారు. అవసరమైతే ఒకరోజు ఉపాధి హామీ కూలీలతో కళాశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తను శుభ్రపరుస్తామని ఆమె తెలిపారు. అడిషనల్ కలెక్టర్ శ్రీజ పర్యవేక్షణతో కళాశాల సుబ్రం అవుతున్నందుకు విద్యార్థులు సంతోష వ్యక్తం చేశారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని ఉపాధి హామీ కూలీలకు పని కల్పిస్తూ కూలీల సంఖ్యను పెంచాలని డిఆర్డిఏ పిడి శ్రీరామ్ తెలిపారు. మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో ఈజీఎస్ ద్వారా జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది ఐకెపి ఏపిఎం కలకోట సంపత్ కుమార్, సీసీలతో ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, డిడి సీహెచ్ అనిల్ కుమార్, ఏపీఎం కలకోట సంపత్ కుమార్, సీసీలు వెంకన్న, బెల్లం అనిత, రాములమ్మ, సునీత, లక్ష్మి, కోటియా, ప్రభాకర్, ఈజీఎస్ జైఈ ఇన్చార్జి డి.మనోహర్ రావు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం




**ప్రజాపక్షం/మణుగూరు:** దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన సర్వత్రిక సమ్మె బంధు మణుగూరులో విజయవంతమైంది. ఏఐటీయూసీ,ఐ ఎన్ టియుసి, సిఐటియు, టియుసిఐ, ఐఎఫ్‌టియు సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ సింగరేణి బంధం నిర్వహించి మణుగూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ వరకు చేరుకొని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేసి పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారిలు మాట్లాడారు. సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయలబీక్షం, ఏఐటీయూసీ నాయకులు బోశెట్టి సంపత్, నునావత్ మంగమ్మ, అదెర్ల రాములు, యాకూబ్ చక్రపాణి, చంద్రశేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరితోనే తెలంగాణ రాలేదు..

**-ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉంది**
**-నేలకొండపల్లిలో చారిత్రాత్మక మ్యూజియం ను ఏర్పాటు చేయాలి**
**-టీజేఎస్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్. యం.కోదండరామ్**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరితోనో రాలేదని, అమరువీరుల త్యాగాల వలన సాధించుకున్నామని తెలంగాణ జనసమితి వ్యవస్థాపకులు ప్రో.యం.కోదండరామ్ పేర్కోన్నారు. మండల కేంద్రంలో గురువారం పాలేరు డివిజన్ స్థాయి సదస్సు జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది అమరులైయ్యారని, ఆయన తెలిపారు. ఏ ఒక్కరి వలన తెలంగాణ వచ్చిందంటే అది పోరపాటని అన్నారు. అటువంటి ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఉద్యమకారుల పై దృష్టి సారించినట్లు తెలిపారు.ఉద్యమకారులంతా ఐక్యం కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం టీజేఎస్ కట్టుబడి ఉందని అన్నారు. భక్తరామదాసు రాముడి కోసం ఆనాడు తెగించాడని అన్నారు. రామదాసు వారసత్వంతో తెలంగాణ రాష్ట్రం కోసం ప్రజలు పోరాడినట్లు తెలిపారు. రామదాసు సాంప్రదాయం తోనే తెలంగాణ ప్రజలు నిలదీసి స్వరాష్ట్రం ను సాధించుకున్నట్లు తెలిపారు. రాష్ట్రం అంతా ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఎరువుల. సమస్యను పరిష్కరించాలని కోరారు. మంత్రులను కలిసి సమస్యను వివరిస్తానని అన్నారు. ఈజీఎస్ పథకం ను ఎత్తివేసేందుకు కుట్ర పన్నుతున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుబ్లేడు, వెంకటాయపాలెం మండలాలు చేయాలని ప్రభుత్వం ను కోరామని తెలిపారు.



**చారిత్రక ప్రదేశంలో నడిచినట్లుగా ఉంది..**

స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరంలో నడుస్తుంటే చారిత్రక . ప్రదేశంలో నడిచినట్లు గా ఉందని కోదండరామ్ అన్నారు. స్థానిక భక్తరామదాసు ధ్యాన మందిరం ను సందర్శించి ప్రత్యేక పూజలునిర్వహించారు. రామదాసు కాంస్య విగ్రహం కు నివాళులు అర్పించారు. స్థానిక పూజారి సౌమిత్రి రమేష్ ను రామదాసు చరిత్ర ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చారిత్రిక ప్రదేశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. చెప్పలేనంత అనుభూతి కలుగుతుందన్నారు. ఈ ప్రదేశంలో బౌద్ధక్షేత్రం, రామదాసు మందిరం, శాసనాలు ఇతరత్రా ఉన్నందున్న మ్యూజియం ను ఏర్పాటు చేయాలని కోరారు. అంతే కాకుండా ఇంకా అభివృద్ధి చేయాలని సంబంధిత మంత్రులను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు, పల్లె వినయ్ కుమార్, కె.రవి, మాదాసు శ్రీనివాసరావు, బెల్లంకొండ నాగేశ్వరరావు, తీగ రాములు, రవీందర్ నాయక్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీతో గుండె శస్త్ర చికిత్స

**-యశోద ఆసుపత్రి వైద్యులు జగదీష్ మాదిరెడ్డి**




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అడ్వాన్స్డ్ టెక్నాలజీ ట్రాన్స్‌కాథెటర్ ఆయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టిఏవిఐ) విధానంలో గుండె శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు సోమాజీగూడ యశోద ఆసుపత్రి ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ జగదీష్ మాదిరెడ్డి తెలిపారు. గురువారం ఖమ్మం యశోద ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ జగదీష్ మాదిరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు చెందిన 78 సంవత్సరాల వాసుదేవ మూర్తి గుండె వాల్వ్ కుచించుకుపోయి శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతూ అత్యవసర పరిస్థితిలో సోమాజీగూడ యశోద ఆసుపత్రికి వచ్చారని ఆయన తెలిపారు. వాసుదేవమూర్తి పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటిలేటర్ సపోర్ట్ అందించాల్సి వచ్చిందన్నారు. పలు పరీక్షలు నిర్వహించగా గుండెలోని ఆయోర్టిక్ వాల్వ్ తీవ్రంగా ఇరుకైనట్లు నిర్ధారణ అయిందన్నారు. సకాలంలో చికిత్స అందించకపోతే ప్రాణాంతకంగా మారే పరిస్థితి ఉందన్నారు. పేషంట్ వయస్సు, అనారోగ్య రీత్యా ఓపెన్ హార్ట్ సర్జరీ వల్ల కలిగే ప్రమాదాలను పరిగణలోకి తీసుకుని తమ కార్డియాలజీ బృందం కోత లేకుండా అత్యాధునీక టెక్నాలజీ అయిన ట్రాన్స్‌కాథెటర్ ఆయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టిఏవిఐ) విధానంలో శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామన్నారు. శస్త్ర చికిత్స అనంతరం ఆయన ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు వెంటిలెటర్ సపోర్ట్ లేకుండానే శ్వాస తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యకరమైన స్థితిలో డిశ్చార్జ్ అయ్యారని డాక్టర్ తెలిపారు. తీవ్రమైన ఆయోర్టిక్ స్టెనోసిస్ ఉన్న వైద్యులు వృద్ధులకు, ఓపెన్ హార్ట్ సర్జరీ చేయలేని హైరిస్క్ రోగులకు టిఏవిఐ ఒక వరం లాంటిదన్నారు. సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో ఈ టిఏవిఐ చికిత్స విధానం అందుబాటులో ఉందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినీత్, సత్యారెడ్డి, మార్కెటింగ్ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** పాడి రైతులు ఆర్థిక స్వాలంభన సాధించాలని నేలకొండపల్లి మండల పశువైద్యాధికారి డాక్టర్. భువనేష్ కుమార్ సూచించారు. మండలం లోని మోటాపురం లో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిభిరం ను నిర్వహించారు. ఈ శిభిరం ను సర్పంచ్ ఏలూరి రామారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేశ్వరరావు, మురళీ, గోపాలమిత్రలు వి.నరేష్, నాగరాజు, తాజ్ పాషా, పాండురంగయ్య, రవి, రైతులు చావా జగన్, ఏలూరి మురళీ, బాగం" నరసింహారావు, గుగులోతు వీరు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి




**ప్రజాపక్షం/పాల్వంచ :** సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయం చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో ఏఐటియుసి అనుభంధ తెలంగాణ మద్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సంధర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ... పాఠశాలలో మద్యాహ్న భోజనం చేసే కార్మికులు కట్టెల పొయ్యిలపై వంట చేయటంతో ఆరి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పంధించి గ్యాసుతో పాటుగా గ్యాసు పొయ్యిలను వెంటనే సరఫరా చేయాలన్నారు. వంట కార్మికులకు సరైన వేతనాలు లేకపోవటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. సమాన పనికి సమాన వేతనం, వంట కార్మికులు వేతన చట్టం ప్రకారం రూ. 26,000/ల కనీస వేతనం చెల్లించాలన్నారు. మద్యాహ్న భోజన పథకంలో పని చేస్తున్న కార్మికులకు గుర్తింపు కార్డులను మంజూరు చేయాలన్నారు. తరగతితో సంభంధం లేకుండా ప్రతీ విద్యార్థికి మెనూ చార్జీలు రూ. 25/లు ఇవ్వాలని లేదా నిత్యావసర సరుకులు,గ్యాస్, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. అలాగే 12 నెలల వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించి ఆదుకోవాలన్నారు.గ్రీన్ చానల్ ద్వారా లేదాపిఎఫ్ఎంఎస్ ద్వారా బడ్జెట్‌ను రిలీజ్ చేసి కార్మికుల ఖాతాలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు, సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, పి. పద్మ, లక్ష్మి, రమ, రోజా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐటిలో ప్రకృతి వైజ్ఞానిక సదస్సు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రకృతిని కాపాడటం ప్రతి పౌరుని బాధ్యత అని ప్రజా గాయ కుడు, కవి, పాటల రచయిత కాళోజీ సాహిత్య పురస్కార గ్రహీత డా॥ జయరాజ్ తెలిపారు. ఎస్‌బిఐటి కళాశాలలో గురువారం నిర్వహించిన ప్రకృతి వైజ్ఞానిక అవగాహన సదస్సులో డా॥ జయరాజ్ పాల్గొని మాట్లాడారు. ప్లాస్టిక్ వస్తువుల వాడకం ప్రకృతిని హరిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఎన్నో జీవరాశులు ప్లాస్టిక్, హానీకర రసాయనాలతో తయారు చేసిన వస్తువుల వల్ల కాలగర్భంలో కలిసిపోయాయన్నారు. ప్రకృతి పట్ల పౌరులు సామాజిక స్పృహ కలిగి తమ వంతు బాధ్యతగా ప్లాస్టిక్ నివారణకు ముందుకు రావాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యా ర్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఆధునీక టెక్నాలజీ పరికరాల ద్వారా, రేడియేషన్, కాలుష్యం వల్ల ప్రకృతిని, ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయ న్నా రు. విజ్ఞదర్శిని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ గ్రీన్ రెవల్యూషన్ భాగంలో బ్యాటరీ వాహనాలను వినియోగిస్తున్నప్పటికీ కృత్రిమమేధం వల్ల ప్రకృతిలోని వనరులు నష్టపరుస్తున్నామని తెలిపారు. మానవ తప్పిదాలు, వ్యక్తిగత అలవాట్లు కూడా ప్రకృతిపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ తెలిపారు. అనంతరం ప్రజా గాయకుడు పాగి వెంకన్న నిర్వహించిన ఆటపాట అలరించాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, డి. నాగరాజు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి మాణిక్యాల వినయ్ అన్నారు. దేశవ్యాప్త కార్మిక సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వినయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిదానాన్ని తీసుకొచ్చి పేద, మధ్య తరగతి పిల్లలు చదువులకు దూరమయ్యేలా కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని, బడ్జెట్‌లో 15 శాతం నిధులను కనీసం కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలని, దీని వల్ల కార్మికులకు ఎంతో పనిభారం పడుతుందని చెప్పారు. భవిష్యత్ తరాల వారు ఎన్నో ఇబ్బందులు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, 4 ఇంక్లైన్ శాఖ కార్యవర్గ సభ్యులు మైల రాజేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు భాను, సాయి, స్నేహిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్దీపకం పుస్తకం పిల్లలు అర్థమయ్యేలా బోధించాలి



**ప్రజాపక్షం/భద్రాచలం :** గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఉద్దీపకం పుస్తకంలోని ప్రతీ అంశం అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం దుమ్ముగూడెం మండలంలోని శివారు గ్రామాలైన లింగాపురం, రాజగుంపు జిపిఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర పోషించిన వెంటనే విద్యార్థిగా మారిపోయారు. ఉద్దీపకం పుస్తకంలోని అంశాలను బోధిస్తూ, పిల్లలతో బోర్డుపై రాయించారు. దీంతో విద్యార్థులు కొన్ని అంశాల్లో వెనుకబడి ఉన్నట్లు గుర్తించిన ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నెల రోజుల తర్వాత తప్పకుండా మరోసారి సందర్శిస్తానని, ఈలోగా పిల్లలు ఉద్దీపకం పుస్తకంలోని అంశాలను తప్పనిసరిగా నేర్పించాలని చెప్పారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి పిల్లలను తప్పకుండా క్రమంగా బడికి పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఆర్‌పి విటల్ బాబు, ఉపాధ్యాయు లు ముత్తమ్మ, చరణ్ కుమార్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేగులగండి గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే పాయంని కలిసిన గ్రామస్తులు



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు మండల పరిధిలోని రేగులగండి గ్రామానికి సంబంధించిన పలు సమస్యలపై గ్రామస్థులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలు, అభివృద్ధి పనులు, ఇతర అవసరాలపై వివరించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్ , ఎనిక బాలకృష్ణ, 16వ వార్డు సభ్యులు గుండి దేవా, గుండి భీమయ్య, గుండి రవి, కారం భీమయ్య, కారం జోగయ్య, గుండి రమేష్ పాల్గొన్నారు.